నమస్తే తెలంగాణ
నిపుణ
Guide to Excellence
nipuna
Every Wednesday Free Suppliment
www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna
11 సెప్టెంబర్ 2024
పేజీలు 8

నమస్తే మిత్రమా!
నమస్తే తెలంగాణ, తెలంగాణ టుడే పత్రికలకు చందాదారులు కావాలనుకొంటున్నారా?
ఈ కింది నంబర్‌కి మిస్డ్‌కాల్ ఇవ్వండి
96725 33434
మరిన్ని వివరాలకు ఈ కింది నంబర్లను సంప్రదించండి.
86396 99985
86396 99986

# సీఐఎస్ఎఫ్‌లో కానిస్టేబుల్ కొలువులు

**మీరు ఇంటర్ పాసయ్యారా? చక్కటి శారీరక దారుఢ్యం ఉందా? మంచి ఉద్యోగం కోసం ఎదురు చూస్తున్నారా? అయితే ఈ ప్రకటన మీ కోసమే... కేంద్రహోం శాఖ పరిధిలోని సీఐఎస్ఎఫ్‌లో కానిస్టేబుల్ పోస్టుల వివరాలు సంక్షిప్తంగా...**

## మొత్తం ఖాళీలు: 1130

### సీఐఎస్ఎఫ్

- సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్. ఈ సంస్థ కేంద్ర హోం మంత్రిత్వశాఖ పరిధిలో ఉంటుంది. దేశంలోని ప్రభుత్వ సంస్థలకు భద్రత కల్పించడానికి దీన్ని స్థాపించారు. 1969లో పార్లమెంట్ చట్టం ద్వారా దీన్ని ఏర్పాటుచేశారు. తర్వాత దీన్ని 1983లో పార్లమెంట్ చట్టం ద్వారా సాయుధ దళంగా మార్చారు. దీని ప్రధాన కార్యాలయం న్యూఢిల్లీలో ఉంది. సుమారు 1,88,000 మంది దీనిలో పనిచేస్తున్నారు.
- **మొత్తం ఖాళీలు:** 1130
- **పోస్టులు:** కానిస్టేబుల్/ఫైర్ (పురుషులు)
- వీటిలో తెలంగాణలో– 26,
ఏపీ– 32 పోస్టులు ఉన్నాయి.
- **పేస్కేల్:** నెలకు రూ.21,700– 69,100/-

### ఎవరు అర్హులు ?

- గుర్తింపు పొందిన బోర్డు/ సంస్థ నుంచి ఇంటర్ (సైన్స్) గ్రూప్‌లో ఉత్తీర్ణత.
- **వయస్సు:** 2024, సెప్టెంబర్ 30 నాటికి 18–23 ఏండ్ల మధ్య ఉండాలి. అంటే 2001, అక్టోబర్ 1 నుంచి 2006, సెప్టెంబర్ 30 మధ్య జన్మించిన వారు అర్హులు.

**నోట్:** ఎస్సీ, ఎస్టీలకు ఐదేండ్లు, ఓబీసీలకు మూడేండ్లు వయోపరిమితిలో సడలింపు ఉంటుంది.

- **శారీరక ప్రమాణాలు:** కనీసం 170 సెం.మీ ఎత్తు ఉండాలి. ఛాతీ 80–85 సెం.మీ ఉండాలి.

**ఎంపిక విధానం**

- పీఎస్‌టీ, పీఈటీ, సర్టిఫికెట్ వెరిఫికేషన్, రాతపరీక్ష, డీఎంఈ, వైద్యపరీక్షల ఆధారంగా చేస్తారు

### రాతపరీక్ష విధానం

- ఓఎంఆర్/ కంప్యూటర్ బేస్డ్ టెస్ట్ విధానంలో పరీక్ష నిర్వహిస్తారు.
- పరీక్షలో జనరల్ ఇంటెలిజెన్స్ అండ్ రీజనింగ్, జీకే అండ్ అవేర్‌నెస్, ఎలిమెంటరీ మ్యాథ్స్, ఇంగ్లిష్/ హిందీ నుంచి 25 ప్రశ్నల చొప్పున మొత్తం 100 ప్రశ్నలు ఇస్తారు. 100 మార్కులు.
- పరీక్ష కాలవ్యవధి రెండు గంటలు
- నెగెటివ్ మార్కింగ్ విధానం లేదు
- ప్రశ్నపత్రం ఇంగ్లిష్/ హిందీలో ఉంటుంది

**ముఖ్యతేదీలు**

**దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో

**చివరితేదీ:** సెప్టెంబర్ 30

**వెబ్‌సైట్:** https://cisfrectt.cisf.gov.in

కేశవపంతుల వేంకటేశ్వరశర్మ

